## క్లుప్తంగా

### ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేసిన దృశ్యం

**ఆకివీడు:** సంప్రదాయాలు, ఆచారాలు పాటిస్తూ దేవాలయాల అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు సూచించారు. స్థానిక వనువులమ్మ అమ్మవారి ఆలయ నూతన పాలకవర్గం శుక్రవారం ప్రమాణస్వీకారం చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చైర్మన్‌గా పొన్నాల నాగ మణి, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామీ హైమావతి, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, ఎస్కే హుస్సేన్, దేవస్థానం ఈవో రంగరాజు నాయకులు పాల్గొన్నారు.

### బీసీల అభివృద్ధికి కృషి చేస్తా



బలం సత్యనారాయణ

**కాళ్ల:** కోపల్లెకు చెందిన బలం సత్యనారాయణ వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు కావడంపై పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సత్యనారాయణ శుక్రవారం కోపల్లె గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత పాలకులు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుని బీసీల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కానీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన అనంతరం బీసీలకు ప్రత్యేక స్థానం ఇచ్చి నామినేట్ పదవులతో పాటు రాజ్యసభ సీట్లు కూడా ఇచ్చారని గుర్తు చేశారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని తన విషయంలో రుజువైందన్నారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా తనను ఎంపిక చేయడంపై పార్టీ నాయకులకు, సీఎం వైఎస్ జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల అభివృద్ధికి కృషి చేస్తానని సీఎం జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తానని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కారుమూరి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పుత్తా ప్రతాప్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### తాపీమేస్త్రి ఆత్మహత్య

**పాలకోడేరు:** అప్పుల బాధ తాళలేక ఓ తాపీ మేస్త్రి కలుపు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. విస్సాకోడేరు శివారు వంకాయలపాలెంకు చెందిన దేశి ఏసుబాబు (30) తాపీమేస్త్రీగా పనిచేస్తున్నాడు. ఆదాయం చాలక అప్పులపాలై తీర్చే దారి లేక ఈనెల 14వ తేదీ రాత్రి 9 గంటలకు కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతనిని భీమవరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 11 గంటలకు మృతి చెందాడు. ఆస్పత్రి వర్గాలు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

# జగన్ ప్రభుత్వంలోనే పేదలకు మేలు

**భీమవరం (ప్రకాశంచౌక్):** వచ్చే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పాలన కొనసాగి పేదలకు మేలు జరుగుతుందని పలువురు వక్తలు అన్నారు. ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమాలను శుక్రవారం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఉత్సాహంగా నిర్వహించారు. భీమవరం 18వ వార్డులో ఇంచార్జ్ కోడే యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ప్రభుత్వ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వార్డులో ర్యాలీ నిర్వహించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడే యుగంధర్ మాట్లాడుతూ ప్రజలకు నూటికి నూరు శాతం సంక్షేమం పాలన అందించి పేదల పెన్నిధిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారన్నారు. సంక్షేమం, అభివృద్ధి మరింత ముందుకు తీసుకువెళ్లే సమర్థవంతమైన నాయకుడు ఒక వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. పేదలకు జరుగుతున్న మేలును తట్టుకొలేక పొత్తులు, కుట్రలతో రాజకీయం చేయాలని చూస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులకు బుద్ధి చెప్పడానికి ప్రజలు మరోసారి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, కోడే విజయలక్ష్మి, నల్లం రాంబాబు, రేవూరి గోగురాజు, గంటా సుందర్‌కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, కరిముల్లా బాషా, గాదిరాజు రామరాజు, పాలవెల్లి మంగ, పాలపర్తి జోనా, అల్లూరి నాగవల్లి, కృపారాణి, విజయలక్ష్మి, కొట్టి కుటుంబరావు, ఎస్‌కే అన్సారీ, గుంటి ప్రభు, పేరిచర్ల సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

**రాష్ట్ర ప్రజలకు అండగా సీఎం వైఎస్ జగన్**

**భీమవరం అర్బన్:** ప్రజా సంకల్పయాత్ర ద్వారా అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తరువాత అందరినీ ఆర్థికంగా ఆదుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక్కరేనని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. కొమరాడ గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ‘వై నీడ్స్ ఏపీ జగన్’ కార్యక్రమంలో పేరిచర్ల మాట్లాడారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లలో ఇచ్చిన ప్రతి హామీలను 99.5 శాతం అమలు చేశారన్నారు. దీంతో ప్రతి కుటుంబానికి రూ.50 వేలు నుంచి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. ఎంతో మంది సీఎం జగనన్న ప్రభుత్వంలో తమ కాళ్లపై నిలబడి ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఉభయగోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని వేగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సొసైటీ చైర్మన్ మద్దాల రమణ, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు బేతాళ సంతోష్, రాట్నాల సత్యనారాయణ, రాట్నాల నాగేశ్వరరావు, మద్దా సంపతరావు, పొడపాటి బెన్నీ, తాళ్లూరి సామ్యేయేల్, రాట్నాల రామకృష్ణ, పొడపాటి థామస్, కొట్టి కుటుంబరావు, పెనుమాల నరసింహస్వామి పాల్గొన్నారు.



భీమవరం 18వ వార్డులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



కొమరాడలో ప్రగతి నివేదిక బోర్డును ఆవిష్కరిస్తున్న పేరిచర్ల విజయ నరసింహరాజు



తోలేరులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం

**బడుగుల సంక్షేమానికి కృషి**

**వీరవాసరం:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గా నాగ మల్లేశ్వరరావు అన్నారు. తోలేరు సచివాలయం పరిధిలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు, దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు.. ఈ నాలుగున్నరేళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్‌ అని వివరించారు. తోలేరు సచివాలయ పరిధిలో రూ.20 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామన్నారు. భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం పెద్ద ఎత్తున జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు జగన్ ప్రభుత్వంలో చేసిన మేలును లబ్ధిదారులకు వివరించారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, మండపాక రాంబాబు, భోగిరెడ్డి శ్రీనివాస్, మేకా శ్రీను, కోడే శ్రీనివాస్, ఇంటి రాఘవేంద్ర, పొలమూరి బులిరాజు, కడలి శ్రీరాములు, గెడ్డం భాస్కరరావు, చికిలే మంగతాయారు, వీరవల్లి శ్రీనివాస్, కోడే అప్పారావు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ సాబ్జీ అకాల మృతికి సంతాపం

**భీమవరం:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయ పోరాటాల్లో చురుగ్గా పాల్గొని ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన సాబ్జీ శాసనమండలిలో రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ కుటుంబానికి శ్రీనివాస్ తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

**పీవీఎల్ సంతాపం**

**ఉండి:** చెరుకువాడలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉభయగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి చెందడంపై డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు సంతాపాన్ని తెలిపారు. సాబ్జీ అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన మృతి తీరనిలోటన్నారు. ఆయన కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు.

**ఆఖరి ప్రసంగం ఆకివీడులోనే**



ఆకివీడులో అంగన్‌వాడీ వర్కర్ల నిరసన కార్యక్రమంలో తుది ప్రసంగం చేసిన ఎమ్మెల్సీ సాబ్జీ

**ఆకివీడు:** ఆకివీడులో శుక్రవారం జరిగిన అంగన్‌వాడీ వర్కర్ల ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ ఆఖరిసారిగా ప్రసంగించారు. సమస్యలపై పోరాడుతూ అనేక ఉద్యమాలు నిర్వహించిన సాబ్జీ విమర్శల కన్నా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారు. అంగన్‌వాడీ వర్కర్ల ఆందోళన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ ఏలూరు నుంచి ఆకివీడు చేరుకుని ఇక్కడి ఆందోళన కార్యక్రమాలకు మద్దతు పలుకుతూ ప్రసంగించారు. సాబ్జీ ఆకస్మికంగా మృతిపై అంగన్వాడీ వర్కర్లు, సీఐటీయూ, సీపీఎం నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### కొత్త ఆవిష్కరణలతో సామాజిక అభివృద్ధి



మాట్లాడుతున్న ఎలక్ట్రికల్ ఈఈ అహ్మద్‌ఖాన్

**భీమవరం:** సంక్షేమ విద్యుత్ వినియోగాన్ని పెంచుకునే విధానాలను, పరికరాల కొత్త ఆవిష్కరణలతో సామాజిక అభివృద్ధి సాధ్యమని ఎలక్ట్రికల్ ఈఈ పీర్ అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం భీమవరం డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఎనర్జీ ఎఫిసియెంట్ ఇన్నోవేటివ్ టెక్నాలజీస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంటర్నెట్ ఆధారిత సాధనాలు, సర్వీసెస్, స్మార్ట్ హోమ్ అనుభవాలు, బిజీ లైఫ్ స్టైల్స్ పరికరాలను అందించే టెక్నాలజీలను ఎంచుకోవచ్చునన్నారు. ఎలక్ట్రికల్ డీఈ ఎం.రాజగోపాల్‌చౌదరి, ఏఈ పి.శ్రీనివాసరాజు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు), ప్రిన్సిపాల్ ఎం.అంజన్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ బీవీఎస్‌వర్మ పాల్గొన్నారు.

### యువతిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**ఉండి:** ఉండికి చెందిన కళాశాల విద్యార్థినిని వేధిస్తున్న ఘటనపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉండికి చెందిన ముంద్రు విజయ్ అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన ఓ యువతిని వేధింపులకు గురిచేస్తున్నాడు. యువతి తల్లి పోలీసులను ఆశ్రయించగా, ఆమె ఫిర్యాదుపై ఏఎస్సై సుబ్బారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆగని పోషకాహార పంపిణీ

**పాలకోడేరు:** గత నాలుగు రోజులుగా అంగన్‌వాడీ వర్కర్లు తమ కోర్కెల సాధనకు సమ్మె చేస్తున్నప్పటికీ లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా సచివాలయ ఉద్యోగులు పోషకాహారాన్ని పంపిణీ చేశారు. మండలంలోని కొన్ని కేంద్రాలను తెరిపించి, సచివాలయం ఉద్యోగులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు స్థానిక వార్డు సభ్యుల సమక్షంలో గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందజేశారు. మరికొన్ని కేంద్రాల్లో పోషకాహార పంపిణీకి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆకివీడు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి వాణి విజయరత్నం తెలిపారు. ఇప్పటికే కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో సమ్మెకు ముందు పోషకాహార పంపిణీ చేయడం జరిగిందని, పంపిణీ చేయని కేంద్రాల్లో కూడా లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. మిగతా కేంద్రాలను కూడా తెరిపించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, మహిళా పోలీసులు ఉన్నారు.



గొరగనమూడిలో అంగనవాడీ కేంద్రాన్ని తెరిపించిన పంచాయతీ కార్యదర్శి పోలయ్య

### కంప్యూటర్ బహూకరణ

**వీరవాసరం:** పూర్వ విద్యార్థుల సహకారం మరువలేమని కొణితివాడ జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం మండా రామకృష్ణ అన్నారు. 1991 – 92లో చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం హైస్కూల్‌కు కంప్యూటర్‌ను అందజేశారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇచ్చిన హామీ మేరకు రూ.41 వేల విలువ చేసే కంప్యూటర్‌ను బహూకరించడం అభినందనీయమన్నారు. పీవీ సత్యనారాయణ, రవికుమార్, నాగరాజు సుబ్బరాజు పాల్గొన్నారు.

### 17 నుంచి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

**వీరవాసరం:** తోలేరులో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు ఈనెల 17 నుంచి ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు చవాకుల సత్యనారాయణమూర్తి శుక్రవారం చెప్పారు. తొలిరోజు ఉదయం 6 గంటలకు శ్రీ స్వామివారికి కావలి ఉత్సవ, 7 గంటలకు మంగళ వాయిద్య ఆలయ ప్రదక్షణ, భూత బలి, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన, త్రిశూలార్చన, మహన్యాస పూర్వక పంచామృతాభిషేకాలు, రాత్రి 7 గంటలకు స్వామివారికి దివ్య కల్యాణోత్సవం, 18న తెల్లవారుజామున 4 గంటల నుంచి శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి తీర్థం, స్వామి వారి దివ్యదర్శనం, 9.30 గంటల నుంచి అఖండ అన్నసమారాధన, ఉదయం 10 గంటలకు కూచిపూడి, జానపద నృత్యప్రదర్శనలు, మధ్యాహ్నం సిద్ధేంద్ర కూచిపూడి నాట్య కళాక్షేత్రం, ధవళేశ్వరం వారి కుమార సంభవం, యక్షగానం, కోలాటం, సాయంత్రం సింహ వాహనంపై స్వామివారి ఊరేగింపు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.



తోలేరులో శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి

## ప్రభుత్వం చేసిన మేలును ఇంటింటికీ చెప్పండి

**భీమవరం:** గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో గత నాలుగున్నరేళ్లుగా చేసిన అభివృద్ధి పనులు గతంలో ఎన్నడూ జరగలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో కుల, మత, రాజకీయాలకు అతీతంగా చేయడం వల్లనే పార్టీ, ప్రభుత్వంపై ప్రజలు మక్కువగా ఉన్నారన్నారు. చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓటు అడిగే హక్కు కేవలం వైఎస్సార్ సీపీకే ఉందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలో అమృత పథకంలో చేపట్టిన మూడు మంచినీటి రిజర్వాయర్లను త్వరలోనే ప్రజా వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. యనమదుర్రు డ్రెయిన్‌పై వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తనతోపాటు పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటు ఉండడం వల్లనే అభివృద్ధి, సంక్షేమం వేగవంతంగా అమలు జరుగుతున్నాయన్నారు. మన ప్రభుత్వ హయాంలో ప్రజలకు జరిగిన మేలును పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని శ్రీనివాస్ తెలిపారు.



భీమవరంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

## దురహంకార రాతలపై క్షమాపణలు చెప్పాలి

**కాళ్ల:** దురహంకారంతో రాతలు రాస్తున్న రామోజీ క్షమాపణలు చెప్పాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు. పెదఅమిరం పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడారు. బైజూస్ కంటెంట్, ట్యాబులపై రామోజీ అశుద్ధమైన రాతలు రాస్తున్నారని తప్పుపట్టారు. పెత్తందారుల పిల్లలు ట్యాబులు వాడితే విజ్ఞానం కోసం, అదే పేదలు వాడితే చెడిపోవడమా అని ప్రశ్నించారు. పెత్తందారుల్ని, కులదురహంకారుల్ని తరిమికొట్టే రోజు త్వరలో వస్తుందని విమర్శించారు. పేద పిల్లలకు గవర్నమెంటు స్కూళ్లల్లో ఇంగ్లిష్ మీడియం పెట్టినప్పుడూ ఇలాగే వ్యతిరేకించారని అసహనం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు గవర్నమెంటు స్కూళ్లలో తమ పిల్లల్ని చదివిస్తూ ఎప్పటికీ పనివారిగానే మిగిలిపోవాలా అని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీ, నిరుపేదల పిల్లలంతా రూపాయి విలువ తెలిసి, చదువు విలువ తెలిసి, కష్టం విలువ తెలిసి పైకి వస్తారని, అటువంటి వారిపై నిందలు వేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బడుగు, బలహీనవర్గాల మీద టీవీ ఎపిసోడ్‌ల తరహాలో నిత్యం విషం కక్కుతున్నారని అన్నారు. బడుగు, బలహీన వర్గాలపై ఇంత అసూయ, ఈర్ష్య, ద్వేషం ఎందుకని ప్రశ్నించారు.



డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

### యువతి అదృశ్యంపై కేసు నమోదు

**ఉండి:** యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఉండికి చెందిన ఓ యువతి ఇంటర్ చదివి ఇంటి వద్దే ఉంటోంది. ఈ నెల 14వ తేదీ నుంచి ఆమె కనిపించకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్సై ఎ.సూర్యనారాయణ శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులే కీలకం

**భీమవరం:** రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులదే కీలక పాత్ర అని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చిగురుపాటి సందీప్ శుక్రవారం రాత్రి గ్రంధి శ్రీనివాస్‌ను క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పాలనలో సామాన్య, మధ్యతరగతి వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తమ భవిష్యత్తును బంగారు బాటగా తీర్చిదిద్దుకోవడానికి ఆనాడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేశారన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన పాలకులు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేశారన్నారు. అయితే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడంతో పాటుగా, పిల్లల చదువులు తల్లిదండ్రులకు భారం కాకుండా ఉండేందుకు అనేక విద్య సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు విదేశీ విద్య అవకాశం కూడా కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కిందని అన్నారు. సందీప్‌ను ఆయన అభినందించారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహారాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కొల్లి ప్రసాద్, బేతాళ సంతోష్, కొవ్వాడ రాజు, కూనపరాజు ఫణి వర్మ, ఒట్టి యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.



చిగురుపాటి సందీప్‌ను అభినందిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

## పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం

**భీమవరం:** పోలీసు సిబ్బంది కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని ఎస్పీ యు.రవి ప్రకాష్ అన్నారు. అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబానికి పోలీసు సిబ్బంది సేకరించిన విరాళాన్ని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పోలీసు సిబ్బందికి ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా యలమంచిలి పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తూ గత నెల 4న అనారోగ్యంతో మృతి చెందిన సత్యనారాయణ కుటుంబానికి జిల్లా సిబ్బంది విరాళంగా సేకరించిన రూ.95 వేలు మొత్తంలో అతని భార్య అనితకు రూ.65 వేలు, తల్లిదండ్రులు ఇశ్రాయేలు, వసంతలకు రూ.30 వేలు ఎస్పీ రవిప్రకాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హోంగార్డ్స్ ఆర్ఐ వెంకటరావు, ఆర్ఎస్ఐ సత్యనారాయణ, హోంగార్డ్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ మోజెస్ పాల్గొన్నారు.



హోంగార్డ్ తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

**అమరజీవికి నివాళి**

అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఎస్పీ యు.రవి ప్రకాష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్బీ సిఐ అహ్మదున్నీసా, ఆర్ఐ వెంకట్రావు పాల్గొన్నారు.